షణ్ముఖ

SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు     తెలుగు దినపత్రిక

1st Year Happy Work Anniversary.

Good for Health     Best for Readers     THE POWER OF PEN RK

సంపుటి : 3 సంచిక : 9 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 09 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 9 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 09 January 2026 PAGES : 8 PRICE : 3/-


## ఈడీ దాడులు జరుగుతుండగా.. ఐప్యాక్ చీఫ్ ఇంటికి మమతా బెనర్జీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 08)

రాజకీయ కన్సల్టెన్సీ ఐప్యాక్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. ఆ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసం సహా ఐప్యాక్‌కు సంబంధించిన పలు ప్రాంగణాల్లో గురువారం ఉదయం నుంచి సోదాలు (జుణ ఘఅఌం శీఅ ఖూాజ) జరుపుతోంది. మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన దర్యాప్తులో భాగంగా కోల్‌కతా సహా పలు ప్రాంతాల్లో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. అయితే, ఈ సోదాలు జరుగుతున్న సమయంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ .. ప్రతీక్ జైన్ నివాసానికి వెళ్లడం తీవ్ర చర్చనీయాంశమైంది.

ఈడీ అధికారులు జైన్ నివాసంలో తనిఖీలు చేస్తుండగా మమతా బెనర్జీ, కోల్‌కతా పోలీసు కమిషనర్ మనోజ్ వర్మ అక్కడికి వెళ్లారు. ఈ సందర్భంగా దీదీ మాట్లాడుతూ.. ఈ సోదాలు రాజ్యాంగవిరుద్ధమని మండిపడ్డారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఈ తనిఖీలు చేస్తున్నారని దుయ్యబట్టారు. “మా పార్టీ రాజకీయ వ్యూహం, అభ్యర్థుల జాబితా, రహస్య సమాచారాన్ని తెలుసుకునేందుకే ఈడీతో ఈ దాడులు చేయిస్తున్నారు. టీఎంసీ పార్టీ హార్డ్‌డిస్క్‌ను తీసుకునేందుకు ఈడీ అధికారులు ప్రయత్నిస్తున్నారు” అని బెంగాల్ సీఎం ఆరోపించారు.

అయితే, ఈడీ దాడులు జరుగుతుండగా ప్రతీక్ జైన్ నివాసానికి సీఎం వెళ్లడంపై పశ్చిమబెంగాల్ ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు సువేందు అధికారి అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇది దర్యాప్తులో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడమే అవుతుందన్నారు. ఇలాంటి ప్రవర్తన అనైతికం అని మండిపడ్డారు. ప్రస్తుతం ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి.

ఐప్యాక్ సహ వ్యవస్థాపకుడైన ప్రతీక్ జైన్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగానికి హెడ్‌గానూ -మిగతా 2లో

## వైకాపా కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 08)

వైకాపా మాదిరిగా రప్పారప్పా మన విధానం కాదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు. “ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎంత సేవ చేశామన్నదే మన అజెండా కావాలి. అభివృద్ధి-సంక్షమం -మిగతా 2లో

## అది పిచ్చి పని... అమరావతి రెండో దశ భూసేకరణపై జగన్ విమర్శలు

### అమరావతి రెండో దశ భూసేకరణపై వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 08)

అమరావతి రాజధానిలో రెండో దశ భూ సమీకరణ చేపట్టాలన్న ప్రభుత్వ ఆలోచనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొదటి విడతలో సేకరించిన భూములనే అభివృద్ధి చేయకుండా మరోసారి భూములు తీసుకోవడం పిచ్చి పని అని అభివర్ణించారు. -మిగతా 2లో

# సీమపై వైకాపా బురద రాజకీయం

ఆ బురదలోనే వాళ్లు కూరుకుపోతారు

ఇప్పుడు సీమలో జలాశయాలు, చెరువులు కళకళలాడుతున్నాయి

తెలుగు ప్రజలు ఇచ్చిపుచ్చుకోవాలి

గోదావరి వరద జలాలు మీరూ వాడుకోండి, మేమూ వాడుకుంటాం

ముఖ్యమంత్రి చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 08)




ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు రామానాయుడు, మనోహర్, ఎంపీ మహేశ్‌కుమార్, మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే బాలరాజు, జలవనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహమూర్తి తదితరులురాష్ట్రంలో వైకాపా బురద రాజకీయాలు చేస్తోందని, ఆ బురదలో వాళ్లే కూరుకుపోతారు తప్ప తనకు జరిగే నష్టం ఏమీ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమ ఎత్తిపోతలపై వందసార్లు అబద్ధాలు చెబితే నిజమైపోతాయా? ఏమిటీ బురద రాజకీయం అని నిలదీశారు. రాయలసీమ జలాశయాలు, చెరువులు నీళ్లతో కళకళలాడుతున్నాయని, అదీ తాము చేసిందని చెప్పారు. చిల్లర రాజకీయాలు చేయొద్దని వైకాపా నాయకుల్ని హెచ్చరించారు. మరోవైపు తెలుగుజాతి ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకోవాలని, విరోధాలు సృష్టించి ఆనందపడకూడదన్నారు. గోదావరి నీళ్లు తెలంగాణ ఎన్ని వాడుకున్నా అభ్యంతరం లేదని, సముద్రంలో కలిసే వరద జలాలను రాయలసీమకు తరలిస్తే తప్పు ఏమిటని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద సమీక్ష అనంతరం ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

**ప్రజల సెంటిమెంట్స్‌తో ఆడుకోకూడదు..**

‘తెలుగుజాతి ఒకటే.. ఒకరికొకరం ఇచ్చి పుచ్చుకోవాలి. ప్రజల సెంటిమెంట్‌తో ఆడుకోకూడదు. తెలుగు జాతి కోసం నేను పని చేశాను. నిన్న, మొన్న ఈ రాజకీయాలు నాకే అర్థం కాలేదు. ఏమిటీ రాజకీయం? దేవాదుల ప్రాజెక్టు దాటితే పోలవరానికి నీళ్లు వస్తాయి. గోదావరి నుంచి తెలంగాణ నీళ్లు తీసుకుంటుంటే నేను అభ్యంతరం చెప్పడం లేదు. అలాంటిది కింద సముద్రంలోకి వెళ్లిపోయే నీటిని నేను పొదుపు చేస్తూ రాయలసీమకు ఇస్తానంటే ఏమిటి మీకు అభ్యంతరం? పైన గోదావరి నీళ్లు మీరు మంజీరాకు తీసుకువెళ్లారు. తప్పులేదు. గోదావరిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. తీసుకోండి. సముద్రంలోకి వెళ్లే నీటిని పొదుపు -మిగతా 2లో

## వాటికి అడ్డు చెప్పవద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది: బండి సంజయ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 08)



ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అప్పటికే నిర్మాణం లో ఉన్న నీటి ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పకూడదని ఉందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. నీటి పంపకాల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న వాగ్యుద్ధం నేపథ్యంలో ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉండగా, కేవలం 299 టీఎంసీలకు -మిగతా 2లో

## అనర్హత భయంతోనే రిజిస్టర్‌లో వైకాపా ఎమ్మెల్యేల సంతకాలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 08)

జగన్ అసెంబ్లీ కార్యకలాపాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తే.. వైకాపా ఎమ్మెల్యేలు మాత్రం ఆయనకు తెలియకుండా రిజిస్టర్‌లో సంతకాలు చేయడం ఆ పార్టీలో అంతర్గత విభేదాలను ప్రతిబింబిస్తోందని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ పరిణామాలు భవిష్యత్తులో వైకాపాలో చీలికకు దారితీయొచ్చని అభిప్రాయపడ్డారు. సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ప్రజలు వారిని ఎన్నుకుంటే సమావేశాలను బహిష్కరించడాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 (4) ప్రకారం అనర్హత వేటు పడుతుందనే భయంతోనే వారు ఇలా చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని వ్యాఖ్యానించారు.

## భారత్‌పై 500 శాతం టారిఫ్‌లు.. కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 08)

ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షిక ఆంక్షల బిల్లుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఒకవేళ ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించేందుకు ట్రంప్‌నకు అధికారం లభిస్తుంది. ఈ బిల్లుకు సంబంధించి రిపబ్లికన్ సెనేటర్ లిండ్జీ గ్రాహమ్ ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టు చర్చనీయాంశమైంది.ట్రంప్ తో భేటీ అయ్యి పలు కీలక అంశాలపై చర్చలు జరిపినట్లు గ్రాహమ్ తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనున్నట్లు వెల్లడించారు. రష్యా నుంచి చమురు (=బంంఖు శీఅశ్రీ) కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తోన్న రక్తపాతానికి భారత్, చైనా, బ్రెజిల్ పరోక్షంగా నిధులు సమకూరుస్తున్నాయని గ్రాహమ్ ఆరోపించారు. ఇకపై ఆ దేశాలు మాస్కో చమురు కొనుగోలు చేయకుండా ఈ బిల్లు అడ్డుకుంటుందన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత రష్యాపై విధించిన ఆంక్షలను ఉల్లంఘించే దేశాలపై 500 శాతం టారిఫ్‌లు వేసే అధికారం యూఎస్‌కు లభిస్తుందన్నారు. ఈ బిల్లుపై త్వరితగతిన ముందుకుసాగుతామని తెలిపారు. -మిగతా 2లో

## శాస్త్ర విజ్ఞానం నాలుగు గోడల మధ్యే ఆగిపోకూడదు వెంకయ్యనాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 08)

సమాజం కోసం ఆలోచించడం, పని చేయడం ‘ఈనాడు’ డీఎన్‌ఏలోనే ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. శాస్త్రీయ అంశాలకు పత్రికలో ప్రముఖ స్థానం కల్పిస్తోందని చెప్పారు. తెలుగు పత్రికా రంగంలో విప్లవాన్ని సృష్టించిన రామోజీరావు ఒక ధ్రువతార అని కొనియాడారు. నగరంలోని బీఎం బిర్లా సైన్స్ సెంటర్‌లో ‘ఈనాడు’ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘ల్యాబ్ టూ సొసైటీ- రోల్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ ఇన్ బిల్డింగ్ వీబీ-2047’ -మిగతా 2లో

## జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అమరావతి ఆగదు: మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 08)



జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. అమరావతిపై అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజధాని అమరావతిపై జగన్ చేసిన ఆరోపణలను మంత్రి నారాయణ ఖండించారు.“నదీ గర్భంలో నిర్మాణాలు చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారు. కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారు. అక్కడ ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగవు. నేతలు పూర్తిగా అవగాహన చేసుకుని మాట్లాడాలి. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం చేసుకుని స్పందించాలి. మిడి మిడి జ్ఞానంతో మాట్లాడం తప్పు. రివర్‌బెడ్, రివర్ బేసిన్‌కు తేడా తెలుసుకోవాలి. వాస్తవాలు తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదు. రెండో విడత భూ సమీకరణకు రైతులు ముందుకు వస్తున్నారు. గంటల వ్యవధిలో వందల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారు. ఇది చూసి ఓర్వలేకే జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అమరావతి ముందుకెళ్లిపోతోందన్న అసూయతోనే అవాస్తవాలు మాట్లాడుతున్నారు. ఇలాగే వ్యవహరిస్తే.. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడితే జగన్‌కు ప్రస్తుతం ఉన్న 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయి. ఏ రాష్ట్రానికైనా ఒక రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు హెడ్ క్వార్టర్, కలెక్టర్ కార్యాలయం ఉంటాయి. రాజధానిలో మంత్రులు, కార్యదర్శులు, అధికారులు అందరూ ఉండి.. ప్రజల సమస్యలను పరిష్కరిస్తారు. వచ్చే ఏడాదిన్నరలో రాజధానిలో ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తాం. రెండున్నరేళ్లలో లేఔట్ రోడ్లు పూర్తి చేస్తాం. మూడేళ్లలో ఐకానిక్ భవంతుల నిర్మాణం పూర్తవుతుంది” అని నారాయణ తెలిపారు.

## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 8)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీభూమి–మీహక్కు కార్యక్రమంలో భాగంగా రీ సర్వే పూర్తయిన గోనసపూడి, కడవకుదురు, చింతగుంపల గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయల నందు మండల తహశీల్దార్ జె ప్రభాకకరావు అధ్వర్యంలో సర్కారు రాజముద్రతో ముద్రించబడిన పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం కుడా నిర్వహించనున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుజాత, విఅర్వోలు నాగేశ్వరరావు, మున్నిర్, రైతులు పాల్గొన్నారు.

## జెడ్పీ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

ఒంగోలు మండలం ఉలిచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులును గురువారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ప్రారంభించారు. పొగాకు సమాఖ్య మాజీ అధ్యక్షుడు చుంచు శేషయ్య రూ.3.60లక్షలతో నిర్మించిన ముఖ ద్వారాన్ని, సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వారు చల్లా సత్య సతీష్ రూ.80 వేలతో నిర్మించిన మంచి నీటి ప్లాంటును ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పొగాకు సమాఖ్య మాజీ అధ్యక్షుడు చుంచు శేషయ్య అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఉలిచి ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించటం చాలా సంతోషమని అన్నారు. ఉలిచి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఉలిచి గ్రామ అభివృద్ధి విషయంలో గ్రామస్తులందరూ ఐక్యంగా ఉంటారని, ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని, అందులో భాగంగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మండల అభివృద్ధి అధికారి కె రాజశేఖర్, డాక్టర్ చుంచు చలమయ్య, ఉలిచి గ్రామ సర్పంచ్ మంచు మురళీ, చుంచు సింగయ్య, మండవ సుబ్బారావు, షేక్ సర్దార్ భాషా, ముప్పవరపు శ్రీనివాసరావు, చుంచు రామాంజనేయులు, ఎర్రంనేని నరసింహారావు, ఎర్రంనేని వెంకట శేషయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ కోటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె కాంచన పాల్గొన్నారు.

## రెవిన్యూ అసోసియేషన్ డైరీ, ఏపీ జెఎసి అమరావతి టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీ జేఏసీ అమరావతి పక్షాన జిల్లా జాయింట్ కలెక్టం ఆర్ గోపాలకృష్ణ రెవిన్యూ అసోసియేషన్ డైరీ, ఏపీ జెఎసి అమరావతి టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ పిన్నిక మధుసూదనరావు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ట్రెజరర్ ఊతకోలు శ్రీనివాసరావు, కలెక్టరేట్ అధ్యక్షులు బి సత్య శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, వై ప్రశాంత్ నాయుడు, వెంకటేశ్వరరాజు, హరిత, మీనా మేరీ, కలెక్టరేట్ అధ్యక్షులు బి సత్యసాయి శ్రీనివాస్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## సీమపై వైకాపా బురద రాజకీయం

చేస్తూ కరవు ప్రాంతానికి వాడుకుంటే రాయలసీమ కూడా బాగుపడుతుంది. అవసరమైతే, అన్నీ కలిసొస్తే తెలంగాణకూ నీళ్లు ఇవ్వవచ్చు. నాగార్జునసాగర్, శ్రీశైలంలో నీళ్లు నిలబెడితే తెలంగాణకు కూడా ఇవ్వవచ్చు. అలాంటిది ఏమిటీ రాజకీయం? తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి.

**పదేపదే అబద్ధాలు చెబితే నిజమవుతాయా?**

'రాయలసీమ ఎత్తిపోతల గురించి ఏమిటీ వైకాపా రాజకీయం? ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమైపోతుందని ఇష్టానుసారం మాట్లాడతారా? 2020 మేలో రూ.3,825 కోట్లతో రాయలసీమ ఎత్తిపోతలకు పరిపాలనా అనుమతి ఇచ్చారు. పర్యావరణ అనుమతి లేకుండానే ఈ పథకం చేపడుతున్నారని తెలంగాణకు చెందిన వ్యక్తి హరిత ట్రైబ్యునల్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ట్రైబ్యునల్ నిపుణుల కమిటీని నియమించి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పనులు ఆపేసింది. 2020 జులై 13న హరిత ట్రైబ్యునల్ అంతకుముందు ఆదేశాలకు పాక్షిక సవరణలు ఇచ్చింది. డీపీఆర్ తయారు చేసేందుకు టెండర్లు పిలిచేందుకు అనుమతి ఇచ్చింది. భూమిపై అసలు పనులు చేయకూడదని ఆదేశాలు ఇచ్చింది. తిరిగి అక్టోబరులో పర్యావరణ అనుమతులు తప్పనిసరి అని తేల్చి చెప్పింది. ఎలాంటి పనులు చేయవద్దని ఆదేశించింది. 2023లో డీపీఆర్ లేకుండా పనులు చేశారంటూ రూ.2.50 కోట్లు జరిమానా విధించింది. నిజాలు ఇలా ఉంటే చిల్లర రాజకీయాలు చేయడం ఏమిటి? గుత్తేదారుకు రూ.900 కోట్లు ఇచ్చేశారు. అనుమతుల్లేని మరో రెండు ప్రాజెక్టులకు రూ.2,000 కోట్లపైన ఖర్చుచేశారు. వాటికి ఎన్‌జీటీ రూ.100 కోట్లు జరిమానా విధించింది. అందులో రూ.25 కోట్లు ప్రభుత్వ సొమ్ము చెల్లించారు. వీళ్ల విచ్చలవిడితనం ఏమిటి? రాయలసీమ ఎత్తిపోతలతో 34 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోసుకునేందుకు ఉంది. అందులో మనకు వచ్చే వాటా 22 టీఎంసీలే. ఇప్పటికే ముచ్చుమర్రి ఉందక్కడ. దాంతో నీళ్లు తీసుకోవచ్చు. రాయలసీమ ఎత్తిపోతలతో ఏదో చేసేయ్యొచ్చు అని వీళ్లు (వైకాపా) చెబుతారు.

**బురద రాజకీయం చేస్తే మీరే కూరుకుపోతారు**

వైకాపా నాయకులు చేసిన పనులపై విచారణ తప్పదు. వారు కుప్పకూల్చిన వ్యవస్థలను ట్రాక్‌లో పెడుతోంటే బురద చల్లుతున్నారు? ఏమిటీ వైకాపా రాజకీయం? బురద చల్లే రాజకీయం తప్ప మరేమిటి? 20 టీఎంసీలతో ఏమైపోతుంది? రాయలసీమలో ఒక్క రిజర్వాయర్‌లో ఉన్నాయి 20 టీఎంసీల నీళ్లు. ఇప్పుడూ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. హంద్రీనీవా కాలువలు వెడల్పు చేసి అటు కుప్పం, ఇటు మడకశిరకు నీళ్లు తీసుకువెళ్లాం. అన్ని చెరువులకూ నీళ్లు ఇచ్చాం. ఇలా చేయాలి కానీ, బురద చల్లుతున్నారు. చాలామంది నాపై బురద చల్లేందుకు ప్రయత్నించారు. ఆ బురదలో వాళ్లే కూరుకుపోయారు తప్ప ఏం జరగలేదు' అని అన్నారు.

**ఏపీ జలాశయాలన్నీ ఇప్పుడు కళకళ**

'రాయలసీమలో ప్రతి రిజర్వాయర్ పూర్తి చేశాం. అన్ని జలాశయాల్లో నీళ్లు నిలబెట్టాం. ఎప్పుడూ నీళు రాని బ్రహ్మసాగర్‌లో 17, 18 టీఎంసీల నీళ్లు నిలబెట్టాం. ఇప్పుడు రాయలసీమ జలాశయాలు, చెరువుల్లో 366 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. రాష్ట్రంలోని జలాశయాలన్నీ 94% నీళ్లతో కళకళలాడుతున్నాయి. నా జన్మ సార్థకమైంది. ఖరీఫ్ తర్వాత కూడా రాష్ట్రంలో 780 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. పట్టిసీమ ఎత్తిపోతల నిర్మిస్తే ఎన్నో అడ్డంకులు సృష్టించారు. ఆ పట్టిసీమ వల్లే ఈ రోజు రాయలసీమ హార్టీకల్చర్ హబ్ అయింది. పట్టిసీమ, గొల్లపల్లి రిజర్వాయర్ల వల్ల రాయలసీమలో పెనుమార్పులు వచ్చాయి. 2014–19లో నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.65,000 కోట్లు ఖర్చు చేశాం.వైకాపా సర్కార్ రూ.12,000 కోట్లే ఖర్చు చేసింది. రాయలసీమకే మేం రూ.12,000 కోట్ల వరకు ఖర్చు చేశాం. అలాంటిది వైకాపా ప్రభుత్వంలో సీమకు రూ.2,000 కోట్లే ఖర్చు చేశారు' అని సీఎం తెలిపారు.

**జాగ్రఫీ తెలియదు రాజకీయం చేస్తారా?**

'నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం నేనే ప్రారంభించా.. నేనే పూర్తి చేశా. జీవితంలో నాకు ఇదో సంతృప్తి. కాటన్ కట్టిన ప్రాజెక్టులు వదిలిపెడితే చాగల్నాడు, పుష్కర, పురుషోత్తపట్నం, తాడిపూడి, మడ్డువలస, తోటపల్లి, తారకరామ, సూరంపాలెం ఇలా అన్ని ప్రాజెక్టులు నేను నిర్మించినవే. రాయలసీమలో గొల్లపల్లి, చెర్లోపల్లి, మారాల ఇలా అన్నీ నేను కట్టినవే. గండికోట ఎన్టీఆర్ కట్టారు. అక్కడ భూసేకరణ నేను పూర్తి చేశా. 90% ప్రాజెక్టులు తెలుగుదేశం కట్టినవే. బచావత్ అవార్డు ప్రకారం మిగులు జలాలు వాడుకునే హక్కు ఆంధ్రప్రదేశ్‌కు ఉందని తొలిసారి చెప్పింది ఎన్టీఆర్. ఆయనే తెలుగుగంగ ప్రారంభించారు. ఎస్ఆర్‌బీసీ, ఎస్ఎల్‌బీసీ, గాలేరు నగరి, హంద్రీనీవా.. ఇలా అన్నీ ఎన్టీఆర్ హయాంలో ప్రారంభమైనవే. ఇప్పుడు ఈ నాయకులకు ఈ ప్రాజెక్టులు అర్థం కావు. జాగ్రఫీ తెలియదు. రాజకీయం చేయాలనుకుంటారు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు.

## అది పిచ్చి పని... అమరావతి రెండో దశ భూసేకరణపై జగన్ విమర్శలు

గురువారం తాడేపల్లిలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజధాని కోసం మొదటి దశలో 50 వేల ఎకరాలు తీసుకున్నారు. ఆ భూమిలో రోడ్లు, కరెంటు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికే లక్ష కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా చంద్రబాబే చెప్పారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి, ఎప్పుడు వస్తుందో స్పష్టత లేదు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు" అని జగన్ ప్రశ్నించారు.తొలిదశలో భూములు ఇచ్చిన రైతులు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశ పేరుతో మరో 50 వేల ఎకరాలు ఎందుకు సేకరిస్తున్నారు? మొత్తం లక్ష ఎకరాల అభివృద్ధికి రెండు లక్షల కోట్లు అవసరమవుతాయి. ఈ డబ్బంతా ఎక్కడి నుంచి తెస్తారు? కేవలం చంద్రబాబు, ఆయన బినామీలు దోచుకోవడానికే ఈ భూసేకరణ జరుగుతోంది" అని జగన్ ఘాటుగా ఆరోపించారు. రాజధాని అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం వారికి వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వైకాపా కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలి

సమన్వయంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి. వైకాపా కుట్రలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలి. అందరూ ఏకతాటిపైకి వచ్చి అసత్య ప్రచారాలకు దీటుగా బదులివ్వాలి. ప్రజావేదికలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి. తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలి. పార్టీ బలోపేతం, క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేయాలి" అని లోకేశ్ అన్నారు.

## ఈడీ దాడులు జరుగుతుండగా.. ఐప్యాక్ చీఫ్ ఇంటికి మమతా బెనర్జీ

వ్యవహరిస్తున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత నుంచి టీఎంసీతో కలిసి ఐప్యాక్ పనిచేస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థపై ఈడీ ఎందుకు సోదాలు జరుపుతోందన్న విషయంపై మాత్రం స్పష్టత లేదు. అయితే, మరికొన్ని నెలల్లో బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఈ పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి.

## వాటికి అడ్డు చెప్పవద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది: బండి సంజయ్

మాత్రమే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు అంగీకరించారని ప్రశ్నించారు.

కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ప్రజలను పదేపదే మోసం చేశారని ఆయన ఆరోపించారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించలేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ తన వాటాను పూర్తిగా వాడుకోలేదని, అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర విభజన సమయంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పవద్దని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో స్పష్టంగా ఉందని, అయితే ఆ చట్టంలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రస్తావన లేదని ఆయన అన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీల నీటిని తరలించారని, దీనిని తెలంగాణ కాంగ్రెస్ గానీ, బీఆర్ఎస్ గానీ గతంలో పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన తప్పిదాలు చూస్తే తనకు ఆశ్చర్యం కలుగుతోందని ఆయన అన్నారు.

## భారత్‌పై 500 శాతం టారిఫ్‌లు.. కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్..

యుద్ధం ఆపేందుకు సిద్ధమంటూ పుతిన్ మాటలు చెబుతూనే అమాయకులను చంపుతున్నారని గ్రాహమ్ మండిపడ్డారు.రష్యా చమురు కొనుగోలుదారుల్లో చైనా మొదటి స్థానంలో ఉండగా.. భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ చమురు కొనుగోళ్లపై ట్రంప్ మొదటినుంచి ఆగ్రహంతో ఉన్నారు. ఈ కారణంతోనే గతేడాది భారత దిగుమతులపై ట్రంప్ అదనపు సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 50 శాతానికి చేరాయి. మరోవైపు.. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్– అమెరికా మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.


## శాస్త్ర విజ్ఞానం నాలుగు గోడల మధ్యే ఆగిపోకూడదు: వెంకయ్యనాయుడు


కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "క్రమశిక్షణ, అంకితభావం, దూరదృష్టి రామోజీరావు సొంతం. తెలుగు పాఠకులకు శాస్త్ర విజ్ఞానాన్ని అందించాలని ఆయన తాపత్రయపడ్డారు. సమాజంలో శాస్త్ర, సాంకేతికతపై నమ్మకాన్ని పెంపొందించడం మరింత అవసరం. శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చేరవేయాలి. సమాజంలో శాస్త్ర, సాంకేతికతపై నమ్మకాన్ని పెంపొందించాలి. దీనిపై అవగాహన పెంచే బాధ్యత శాస్త్రవేత్తలు, నిపుణులు తీసుకోవాల్సిన అవసరముంది. శాస్త్రవిజ్ఞానం నాలుగు గోడల మధ్యే ఆగిపోకూడదు.. ప్రజలకు చేరాలి. విద్యార్థుల్లో సైన్స్‌పై ఉత్సుకతను మరింత పెంచాలి. క్లిష్టమైన సైన్స్ అంశాలను సాధారణ ప్రజలకు అర్థమయ్యేలా 'ఈనాడు'లో జ్ఞాననేత్రం శీర్షికన ప్రచురిస్తున్నారు.

సైన్స్‌పై ఎంత ఆదరణ పెంచగలిగితే ఆ రంగంలో దేశం అంత ముందుంటుంది. మన దేశంలో మేధస్సుకు కొదవ లేదు. రామానుజం, శకుంతలాదేవి, సీవీ రామన్ వంటి ప్రముఖులు దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేశారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు స్వదేశీ పరిజ్ఞానంతో ఉపగ్రహాలు, క్షిపణులను తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేశారు. ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి మనం చేరుకోవడం సంతోషించదగ్గ విషయం. శాస్త్ర విజ్ఞానంలో అగ్రస్థానంలో భారత్ ఉండాలన్నదే మన లక్ష్యం. మానవ జీవన నాణ్యత పెంచడంలో శాస్త్ర సాంకేతికత పాత్ర చాలా కీలకమైనది. ఈ రంగంలో దూసుకెళ్లేందుకు ప్రైవేటు సంస్థలు చాలా కీలకంగా వ్యవహరిస్తున్నాయి. హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్.స్వామినాథన్ కృషి వల్లే ఆహార రంగంలో భారత్ స్వయంసమృద్ధిని సాధించింది" అని వెంకయ్యనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో 'ఈనాడు' ఏపీ ఎడిటర్ ఎం.నాగేశ్వరరావు, ఏఎస్‌టీసీ గౌరవ అధ్యక్షుడు డా.ఆర్‌బీఎన్ ప్రసాద్, ఎస్‌ఏసీ–ఏఎస్‌టీసీ చైర్మన్ డా.సీహెచ్ మోహన్‌రావు, డబ్ల్యూహెచ్‌వో మాజీ శాస్త్రవేత్త డా.సౌమ్యా స్వామినాథన్, అనంత్ టెక్నాలజీస్ సీఎండీ డా.పావులూరి సుబ్బారావు, సీఎస్ఐఆర్ డైరెక్టర్ డా.డి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర కెపిఐసి లక్ష్యాలను అధికారులు అధిగమించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 8)

స్వర్ణాంధ్ర కెపిఐసి లక్ష్యలను అధికారులు అధిగమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర కెపిఐసి లక్ష్యల సాధనపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర విజన్ బాపట్ల దిశగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. స్వర్ణాంధ్ర ప్రగతి సాధనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన, పరిశుభ్రమైన తాగునీటిని అందించడం చాలా ముఖ్యమన్నారు. పబ్లిక్ హెల్త్ నుంచి 49శాతం కుళాయి కనెక్షన్ ఇవ్వాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 43 శాతమే కుళాయి కనెక్షన్ లు ఇవ్వడం ఏమిటన్నారు. మురుగు నీటిని శుద్ధి చేసే కేంద్రాలు మున్సిపాలిటీలలో ఏర్పాటు చేయాలన్నారు. శుద్ధి చేసిన తర్వాత ఆ నీటిని వినియోగించుకోవడం, వాటిని సురక్షతమైన పద్ధతిలో బయటకు విడుదల చేయడం వంటివి చేయాలన్నారు. గ్రామీణ నీటి సరఫరాశాఖ ద్వారా 4,493 కుళాయి కనెక్షన్ లు ఇవ్వాలని లక్ష్యం కాగా, కేవలం 200 మాత్రమే చేయడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలలోని వాటర్ ప్లాంట్లన్నింటినిలో నీటి పరీక్షలు నిర్వహించాలన్నారు. పంచాయతీరాజ్ కింద 49.93 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాల్సి ఉండగా, కేవలం రెండు కిలోమీటర్లు నిర్మించడం ఏమిటని నిలదీశారు. చాలా పనులు టెండర్ దశలో ఉన్నాయని సంబంధిత శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వేగంగా నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణ పనుల లక్ష్యలను చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. మూడు నెలలలో 28.93 కిలోమీటర్ల రహదారులు నిర్మించాలని లక్ష్యం కాగా, కేవలం 14.2 కిలోమీటర్ల నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు. త్వరితగతిన లక్ష్యలు చేరుకోవడానికి అధికారులు కృషి చేయాలన్నారు. గృహ నిర్మాణశాఖ ద్వారా 700 గృహాలు నిర్వహించాల్సి ఉండగా, ఇప్పటివరకు 259 నిర్మించడం ఏమిటన్నారు. లబ్ధిదారులను చైతన్యపరిచడం, అప్రమత్తంగా నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కెపిఐసి ప్రమాణాలను పాటించాలని ఆయన స్పష్టం చేశారు. భూగర్భ ఖనిజ సంపదపై దృష్టి సారించాలన్నారు. పీఎం శ్రీ పథకంలో రూ.5 కోట్లు నిధులు జిల్లాకు మంజూరు కాగా, 87 పనులకు గాను 28 పనులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అమృత్ 2 పనులు చేపట్టాలన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేము రాజు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆంజనేయులు, గృహ నిర్మాణశాఖ పిడి వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి డిఈ అరుణకుమారి, తదితర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం




# నేడు అట్టహాసంగా టిడిపి తీర్థం పుచ్చుకోనున్న మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 8)

వైసీపీ ప్రభుత్వంలో మర్రిపూడి మండల ఎంపిపి గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపిపి వాకా వెంకటరెడ్డి ఎట్టకేలకు టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం అందుకు వేదిక కానుంది. మార్కాపురం ఎమ్మెల్యేకందుల నారాయణరెడ్డి సూచనల మేరకు గత కొంత కాలంగా సమాలోచనలు జరుపుతున్న ఎంపిపి వెంకటరెడ్డి టీడీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. రెండు రోజుల క్రితం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ (తరువాయి 4లో...)

# కార్యకర్తలూ కొలతలు వేయించండి...!

## ఐసిడిఎస్ అధికారులు కార్యకర్తలకు మౌఖిక ఆదేశాలు

## వెలుగు వార్తకు స్పందన

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 8)



షణ్ముఖ వెలుగు 3 05.01.26 సోమవారం

ఐసిడిఎస్‌లో అంతా ఆయనే...!

అద్దె చెల్లింపుల్లో చేతివాటం
ప్రమోషన్ ఆర్డర్లకు పైసలివ్వాలంటున్న ఆయన
నోటిఫికేషన్ వస్తే రోస్టర్ పేరిట కాసుల పంట
సిడిపిఓ, సూపర్‌వైజర్లకు ఆయన చెప్పిందే వేదం
ఇదీ కనిగిరి ఐసిడిఎస్‌లో పరిస్థితి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 4)

www.shanmukhavelugu.com
05 Jan 2026 - Page 3

అంగన్‌వాడీ అద్దె భవనాలకు సంబంధించి సచివాలయ సర్వేయర్ ద్వారా కొలతలు తీయించాలని ఐసిడిఎస్ అధికారులు అంగన్‌వాడీ కార్యకర్తలను మౌఖికంగా ఆదేశించారు. ఈ నెల 5వ తేదీన "ఐసిడిఎస్‌లో అంతా ఆయనే" అన్న కథనంతో ఆ శాఖ జిల్లా అధికారుల్లో చలనం వచ్చింది. కనిగిరి పట్టణంలో కనీస వసతులు లేని రేకుల షెడ్లలో కూడా అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ అద్దెల్లో కూడా అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న కథనంతో ఆ శాఖ జిల్లా అధికారుల్లో కలవరం మొదలయ్యింది. ఈ నెల 12వ తేదీ లోగా అంగన్‌వాడీ అద్దె భవనాల కొలతలు తీయించి సచివాలయ సర్వేయర్ రిపోర్టును కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. అంతే కాకుండా అద్దె భవనం యజమాని బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకం జిరాక్సు కూడా సమర్పించాలన్నారు. వెలుగు కథనంతో నైనా అభం, శుభం తెలియని చిన్నారులకు మౌలిక వసతులతో కూడిన అద్దె భవనాల్లో కేంద్రాలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.




### తలలు పట్టుకుంటున్న కార్యకర్తలు....

ఐసిడిఎస్ జిల్లా అధికారుల మౌఖిక ఆదేశాలతో అద్దె భవనాల కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. ఐసిడిఎస్ అధికారుల నుండి మున్సిపల్ కమిషనర్‌కు అద్దె నిర్ణయానికి సంబంధించి కొలతలు తీయించి నివేదికలివ్వాలని లిఖిత పూర్వకంగా కోరాలి. అనంతరం కమిషనర్ సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించడం జరుగుతుంది. కమిషనర్ ఆదేశాల మేరకు కొలతలు తీసి నివేదికను ఐసిడిఎస్ కార్యకర్తలకు ఇచ్చే అవకాశం ఉంది. కానీ అవేమీ లేకుండా సచివాలయ సర్వేయర్‌ను కార్యకర్తలు కలిసి సర్వే చేయించి నివేదిక తీసుకోమని ఐసిడిఎస్ అధికారులు మౌఖిక ఆదేశాలిచ్చారే కాని కార్యకర్తల గోడును ఏ అధికారి పట్టించుకుంటారనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా ఐసిడిఎస్ అధికారులు స్పందించి మున్సిపల్ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా నివేదిక కోరితేనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారనే విషయాన్ని ఐసిడిఎస్ అధికారులు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రేషన్ దందాకు చెక్ పెట్టేదెవరు?

## ముటుకుల పంచాయతీలో రేషన్ డీలర్ దందా

## 700 కార్డు దారుల బియ్యం పై డీలర్ కన్ను...!

## పత్రికల్లో వార్తలు వచ్చినా నన్నెవరూ ఏం చేయలేరంటున్న డీలర్

## రేషన్ దందాకు వత్తాసు పలుకుతున్న కూటమి ప్రభుత్వం

## చోద్యం చూస్తున్న అధికారగణం



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జనవరి 8)

మండలంలో రేషన్ డీలర్ల అవకతవకలు రోజురోజుకూ పెరిగిపోతూ బాహాటంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం పేద కుటుంబాల కోసం ఉచితంగా బియ్యం ఇస్తుంటే, వాటిమీద ఆధారపడి ఉన్న కొంత మంది డీలర్ల దురాశకు లబ్ధిదారులు బలైపోతున్నారు. బియ్యం పంపిణీ చేయకుండా దానిని ఇతరులకు తరలించే అక్రమాలు మండలంలో నిత్యకృత్యంగా మారాయి. పలు గ్రామాల్లో డీలర్లు బియ్యం బదులుగా కార్డుదారులకు నగదు ఇస్తున్నారు. మరి కొంత మంది ఒక్కో కుటుంబానికి 2, 3 కిలోల బియ్యం కట్ చేసే అక్రమాలు పాల్పడుతున్నారు. అయితే మండలంలోని ముటుకుల గ్రామంలో డీలర్ రేషన్ బియ్యం దందా మారింది.

### 700 మంది కార్డుదారుల బయోమెట్రిక్...బియ్యం ఇవ్వని దుస్థితి



మండలంలోని ఒక గ్రామంలోని రేషన్ డీలర్ దాదాపు 700 కార్డుదారుల బయోమెట్రిక్ ముందుగానే తీసుకుని,వారి పేర్లపై రేషన్ జారీ అయినట్లుగా ఆన్‌లైన్‌లో నమోదు పూర్తి చేశాడు. కానీ అందుకు తగ్గట్టుగా బియ్యం మాత్రం లబ్ధిదారులకు ఒక్క గింజ కూడా ఇవ్వకుండా జనవరి నెల మొత్తం కోటాను మింగేయడానికి పక్కా కుట్ర రచించారు. రేషన్ బియ్యం ఇవ్వని వారిలో కొంతమంది వృద్ధులు,వికలాంగులు, వితంతువులు కూడా ఉన్నారు. సమయానికి రేషన్ ఇవ్వాలని డీలర్‌ను అడిగితే అతని సమాధానం వారిని ఆశ్చర్య పరిచే విధంగా మారింది. గ్రామంలో కోతుల బెడద ఎక్కువ ఉన్నాయి. అందుకే ఎవరికీ జనవరికి రేషన్ ఇవ్వడం లేదు. కోతులు పట్టేవారికి గ్రామం మొత్తం కార్డ్ దారుల రేషన్ బియ్యం ఇవ్వాలి అని అంటూ డీలర్ అబద్ధాలతో కార్డుదారుల వద్ద బయోమెట్రిక్ వేయించుకున్నారని వారు తెలిపారు.

### బియ్యం ఇవ్వకపోవడం వెనక పెద్ద దందా?

**ఇబ్బందుల్లో వందల కుటుంబాలు :** జనవరి నెలకు సంబంధించిన రేషన్ అందకపోవడంతో గ్రామంలోని వందలాది పేద కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నాయి. బియ్యం పంపిణీ చేయమని అడిగితే కోతుల బెడద అంటూ (తరువాయి 4లో...)

# మంత్రుల జోక్యంతో ముగిసిన దుర్గగుడి విద్యుత్ బిల్లుల అంశం

## పెండింగ్ బకాయిలు చెల్లించేందుకు దుర్గగుడి అధికారులు అంగీకారం

## సోలార్ ప్లాంట్‌లో నెట్ మీటర్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ సుముఖత

## ఇరు శాఖాధికారులు సమన్వయంతో పని చేయాలి

## మంత్రుల హితవు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 8)

విజయవాడ దుర్గగుడికి సంబంధించి విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖల మధ్య నెలకొన్న సమస్య కొలిక్కి వచ్చింది. భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా, ఆలయ పవిత్రత కాపాడేలా శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. గురువారం నాడు అమరావతిలోని సచివాలయం రెండో బ్లాక్‌లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. దుర్గగుడిపై విద్యుత్ సరఫరా నిలిపివేతతో పాటు, సోలార్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయిన విద్యుత్ ను గ్రిడ్ కు కనెక్ట్ చేసే అంశాన్ని మంత్రులు సమీక్షించారు. ఇరు శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని (తరువాయి 4లో...)

# రాజముద్రతో రైతులకు పాస్ పుస్తకాలు

## యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 8)

కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎటువంటి పార్టీ గుర్తులు లేకుండా రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేస్తుందని టిడిపి యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మాదాలవారిపాలెంలో రీసర్వే అనంతరం మీ భూమి – మీ హక్కు పేరుతో రైతులకు అందజేస్తున్న పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్నేష్‌రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం మీ భూమికి సంబంధించిన పుస్తకాల పై వైసీపీ పార్టీ గుర్తు ఓ వైపు మరో వైపు ఆ పార్టీ అధ్యక్షుడి ఫొటోతో పుస్తకాలు అందించి రైతుల్లో భయాందోళన సృష్టించారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం రైతులకు అండగా నిలిచేందుకు ఆ పాస్ పుస్తకాలను రద్దు చేసి కేవలం రాజముద్రతో నూతన పుస్తకాలను ముద్రించి అందించిందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి ఉన్న వత్యాసం ఇదే అన్నారు. ఇది ఓట్లడిగే సమయం కాదు... ప్రభుత్వం చేయాల్సిన కార్యక్రమాలకు, పథకాలకు ఈ విధంగా పార్టీ అధ్యక్షుడి ఫొటో ముద్రించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం అంటే అన్ని పార్టీలు, అన్ని కులాలు, మతాలకు సంబంధించిందన్నారు. ఏ ఒక్కరికోసమో ప్రభుత్వం ఉండదన్నారు. రైతులు, ప్రజలు గత ప్రభుత్వ వ్యవహారాలను నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. పాత పద్ధతులను ప్రజలు, రైతుల ముందుకు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నేత నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, వ్యవసాయశాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ మీగడ ఈశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు, రైతులు, పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# ఎంఎస్‌ఎంఈ పార్కులకు త్వరగా స్థలాల గుర్తింపు

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 8)

ఎం.ఎస్.ఎం.ఈ. పార్కులకు త్వరగా స్థలాలను గుర్తిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. వీటితోపాటు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న అంశాలలో చర్యలను వేగవంతం చేశామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ కు వివరించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ బి చిన ఓబులేసు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ ఉండాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం క్షేత్రస్థాయిలో అమలవుతున్న తీరు, పెట్టుబడిదారుల సదస్సులో జరిగిన ఒప్పందాల మేరకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సదుపాయాల కల్పన, కలెక్టర్ల కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలలో వేగంగా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాల నిర్వహణతో పాటు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, పారిశుద్ధ్యం, సులభంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు, నీటిపారుదల, దీపం పథకం కింద కనెక్షన్ల మంజూరు, సచివాలయాల ద్వారా అందుతున్న సేవలు, క్రీడల నిర్వహణకు కల్పిస్తున్న సదుపాయాలు, తదితర అంశాలపై ఐ.వి.ఆర్.ఎస్. ద్వారా ప్రజల్లో వ్యక్తం అవుతున్న అభిప్రాయాలపై ఈ సమావేశంలో సిఎస్ సమీక్షించారు. ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. (తరువాయి 4లో...)

# రాజముద్రతో రైతులకు పాస్ పుస్తకాలు







## రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రుణాలు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8) రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించేలా రుణాలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి



రాజాబాబు పిడిసిసి బ్యాంకు అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026 ఖరీఫ్ సీజన్, 2026-27 రబీ సీజన్‌కు గాను జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వంటి సహకార బ్యాంకుల ద్వారా వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లోని ఉత్పత్తులకు రుణాలు, ముఖ్యంగా వ్యవసాయ రుణాలు ఇచ్చేటప్పుడు, రైతులకు ఎంత రుణం ఇవ్వాలి అనే విషయం చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించేలా రైతులకు రుణాలను మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల విస్తీరాన్ని పెంచేలా మరియు సుక్ష్మ సాగు విధానాన్ని ప్రోత్సహించేలా సహకార బ్యాంకులు రైతులకు అవసరమైన రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు. అలాగే రైతులకు సరైన సమయంలో, సరైన మొత్తంలో రుణం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్, బ్యాంకు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పిడిసిసి బ్యాంకు సిఈఓ పిడివి శర్మ, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యశాఖ జెడిలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి గోపి చంద్, జిల్లా సెరికల్చర్ అధికారి సుజయ్, పకృతి వ్యవసాయ అధికారి సుభాషిణి, పిడిసిసి బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రీ సర్వే సద్వినియోగం చేసుకోవాలి







(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 8)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నాగూర్ మీరా కోరారు. గురువారం మండలంలోని టివిపల్లి రెవెన్యూలో జరుగుతున్న రీ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కుదారులు రీ సర్వేలో పాల్గొని రెవెన్యూ సిబ్బందికి సహకరించాలన్నారు. రెవెన్యూ సిబ్బంది రైతుల అనుమానాలను నివృత్తి చేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం ఆనందాపురం అగ్రహారం రెవెన్యూ లోని రైతులకు మండల టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముప్వ రంగసాయి యాదవ్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్యలతో కలిసి రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. టివిపల్లి రెవెన్యూలో పేదలకు ఇచ్చిన భూములను తమకు వారసత్వంగా వచ్చిన భూములంటూ సూరబోయిన బాలయ్య, తదితరులు చేస్తున్న హడావుడి పై స్థానికులు ఎంఆర్ఓ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ రెవెన్యూలో కేవలం 100 ఎకరాలు మాత్రమే పట్టా భూములున్నాయని, మిగిలినదంతా ప్రభుత్వ భూమి అని అర్హులైన వారికి పట్టాలివ్వడం జరిగిందని తహశీల్దార్ రైతులకు తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పకడ్బందీగా రీ సర్వే జరిపి రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## మంత్రుల జోక్యంతో ముగిసిన దుర్గగుడి విద్యుత్ బిల్లుల అంశం



మంత్రులు సూచించారు. భక్తుల మనోభావాలకు పెద్ద పీఠ వేస్తూ నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మరో వైపు దుర్గగుడికి చెందిన ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్‌కు రెండు 500 కిలోవాట్ల సామర్థ్యం గల రెండు నెట్ మీటర్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ అధికారులు అంగీకరించారు. అలాగే దుర్గగుడికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న విద్యుత్ బిల్లులను చెల్లించేందుకు దేవాదాయ శాఖ అధికారులు సుముఖత వ్యక్తం చేశారు. అయితే పెండింగ్ బకాయిలను విడతల వారీగా చెల్లించేందుకు కూడా ఇరు శాఖల ఉన్నతాధికారుల మధ్య ఈ సమీక్ష సమావేశం సయోధ్య కుదిరింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని ఇరు శాఖల అధికారులు మంత్రులకు విన్నవించారు. ఈ సమావేశంలో ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి పుల్లారెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, దుర్గగుడి ఈవో శీనానాయక్‌తో పాటు విద్యుత్, దేవాదాయ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు అట్టహాసంగా టిడిపి తీర్థం పుచ్చుకోనున్న మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట్‌రెడ్డి

కేంద్ర కార్యాలయం ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. శుక్రవారం పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి నుంచి సుమారు 100 కు పైగా కార్లతో భారీ ర్యాలీగా మంగళగిరి వెళ్ళి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యువ నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ పెద్దల సమక్షంలో పార్టీ కండువా కప్పుకోనున్నారు. వాకా వెంకటరెడ్డి తెలుగుదేశం పార్టీలోకి రావడానికి స్థానిక టీడీపీ నేతలు సైతం ఆహ్వానం పలికారు.

## ఎంఎస్ఎంఈ పార్కులకు త్వరగా స్థలాల గుర్తింపు



ఈ దిశగా చర్యలు ముమ్మరం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు.

## మండల పరిధిలోని గాడి పర్తివారిపాలెంలో జలసురక్షణ మాసం గ్రామసభ




(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 8)

చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెం గ్రామం నందు చట్టబద్ద గ్రామసభ మరియు జలసురక్ష మాసం పురస్కరించుకొని గ్రామ సభ గ్రామప్రజలు లతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క ఆర్ఓ వాటర్, బోర్ పంప్ వాటర్, రూరల్ వాటర్ సప్లయ్ వాటర్‌ను పరిశీలించారు. పరిశీలన తర్వాత ఆర్డబ్ల్యూఎస్ వాటర్ పీహెచ్ వాల్యూ 7.5 టీడీఎస్ 510 గాను,ఫ్లోరిన్ 0.02 మీ గ్రా/లీ గాను అనాలసిస్‌లో నిర్ధారణ అయింది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆరోగ్యం కరమైన వాటర్ యొక్క రిపోర్ట్స్ ప్రకారం పీహెచ్ వాల్యూ 7 నుండి 8 వరకు, టీడీఎస్ 150 నుండి 550 వరకు, ఫ్లోరిన్ 0.3 మి.గ్రా/లీటర్ అని నిర్ధారణ అయినదికావున ఆర్డబ్ల్యూఎస్ శ్రేష్ఠమైనదిగా తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి బోర్ పంప్ త్రాగుటకు నిషిద్దాం చేస్తూ ఆర్వో వాటర్ స్టాండర్డ్స్ పెరుగు నట్లు ఆర్వో వాటర్ ప్లాంట్ యాజమాన్యానికి సూచనలు చేస్తామని తెలియజేశారు. ఈ గ్రామసభ నందు ఎంపీడీవో రాఘవేంద్ర, ఆర్ ఎస్ డబ్ల్యూ శాంతిప్రియ, గ్రామ సర్పంచ్ వీరయ్య, సంనూతలపాడు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గమిని ప్రసాద్, ఉపసర్పంచ్ వెంగారెడ్డి, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి ఎమ్ శ్యాంకుమార్, ఇంజనీర్ అసిస్టెంట్ పి బ్రహ్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## రేషన్ దందాకు చెక్ పెట్టేదెవరు?

అబద్ధపు కారణాలతో తప్పించుకోవడం ప్రజల్లో ఆలోచన రేపుతోంది. మండలంలో రేషన్ పంపిణీలో ఇటువంటి భారీ మోసం వెలుగులోకి రావడం, వ్యవస్థ పర్యవేక్షణ పూర్తిగా విఫలమైందనే సంకేతాలను ఇస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కోతులను పట్టుకోవడం పేరిట కార్డ్‌దారుల వద్ద రేషన్ బియ్యం వసూలు చేయడం ఏంటి అని పంచాయతీ అధికారులు ఎక్కడ? గ్రామ పంచాయతీ అధికారులు చేయాల్సిన పనిని గ్రామస్తులపై మోపి ఇలా బియ్యం తీసుకోవడం ఏంటి అని కార్డ్‌దారులు ప్రశ్నిస్తున్నారు. సమస్యను పట్టించుకోకుండా పంచాయతీ అధికారులు ఎందుకు నిశ్చలంగా ఉన్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో యథేచ్ఛగా రేషన్ దందా సాగుతున్న పట్టించుకోవాల్సిన స్థానిక తహశీల్దార్ సైతం మౌనంగా ఉంటున్నారంటే ఏ మేర అక్రమ సంపాదన అందుతుందో అర్థం చేసుకోవచ్చు.... పైగా సదరు డీలర్ కూడా పత్రికల్లో వార్తలు రాస్తే ఏమవుతుందనే ధీమా వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. మా కూటమి ప్రభుత్వంలో మమ్మల్ని ఎవరేం చేయలేరంటూ బహిరంగంగా వ్యాఖ్యానించడం శోచనీయం. కూటమి ప్రభుత్వం సైతం ఈ రేషన్ దందా చేస్తున్న వారికే వత్తాసు పలుకుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు ప్రత్యేకంగా దృష్టి సారించి జిల్లాకు చిట్టచివరి మండలంగా ఉన్న పుల్లలచెరువు మండలంలో జరుగుతున్న రేషన్ దందాకు చెక్ పెడతారో లేదో వేచి చూడాల్సిందే....!

## జిల్లా కేంద్రాల్లో దేశభక్తి ఉట్టిపడేలా గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 8)

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రాల్లో దేశభక్తి ఉట్టిపడేలా 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ పి రాజాబాబు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం ఒంగోలు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణలతో కలసి అధికారులతో సమావేశమై ఈ నెల 26న జరపనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సన్నాహక ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షంచి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఏర్పాటు చేసే విధంగానే నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రమైన మార్కాపురంలో కూడా ఈ నెల 26న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేడుకల ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి వసతి, తాత్కాలిక మరుగు దొడ్లు ఏర్పాటు, సీటింగ్, బారీ కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల విషయంలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేని రీతిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసే స్టాల్స్ వైవిధ్యంగా ప్రభుత్వ సంక్షమ పథకాల అమలు తీరును ప్రతిబింబించేలా అందరిని ఆకట్టుకునేలా ఉండాలని అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో జిల్లాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ తరపున తీసుకోవాల్సిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపై సూచనలు జారీ చేశారు. ఎటువంటి అంతరాయం లేకుండా పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిష్టం ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వీలుగా వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని ఆయా శాఖల వారీ శకటాల ఏర్పాటు ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సరఫరాకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ వేడుకల ప్రాంగణంలో అత్యవసర వైద్య బృందాలను,అంబులెన్సులను అందుబాటులో ఉంచాలన్నారు. గణతంత్ర దినోత్సవ సందేశం ప్రచురణ ప్రతులు సిద్ధం చేయాలని సూచించారు. రెండు జిల్లాల్లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విజయవంతంగా నిర్వహించేలా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి, మార్కాపురం ఆర్డిఓలు ప్రసన్న లక్ష్మి, కేశవర్ధన్‌రెడ్డి, శివరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, జాన్సన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలన్ని ప్రజలకు సజావుగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 8)

ప్రభుత్వ సేవలన్ని ప్రజలకు సజావుగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. చీరాలలోని మోటార్ వాహనాల తనిఖీ అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా యంత్రాంగం పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి వచ్చిందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఆన్ లైన్ ద్వారా అందుబాటులోకి వచ్చిన సేవలు వివరాలు ఉంచాలన్నారు. వాహన పోర్టల్, సారధి పోర్టల్ లో అందుతున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం భావించినట్లుగా ప్రజలకు సక్రమమైన పద్ధతిలో సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వాహనాల తనిఖీ అధికారి కార్యాలయం చీరాలలో రెండేళ్లుగా కొనసాగుతుండగా, ఇప్పటివరకు 2001 రిజిస్ట్రేషన్లు అయ్యాయన్నారు. ఆరుగురు సిబ్బంది ఉండగా, వారి హాజరు పట్టికను పరిశీలించారు. బయోమెట్రిక్ యంత్రాన్ని ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ హాజరుకు







ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఎల్ ఎల్ ఆర్, లైసెన్సుల స్వీకరణ దరఖాస్తులు, జారీ విధానాన్ని కలెక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. కార్యాలయంఅంతా కలియతిరిగారు. ప్రతి గదిలో ఉంచిన పాత దస్త్రాలు, ప్రస్తుతం ఉంచిన దస్త్రాల గదిని నిశితంగా పరిశీలించారు. వాహన పోర్టల్, సారధి పోర్టల్స్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున 15 మంది లైసెన్స్ కొరకు వస్తున్నారని చీరాల మోటార్ వాహనాల తనిఖీ అధికారి కె.రవికుమార్ ఆయన దృష్టికి తెచ్చారు. 378 వాహనాల లైసెన్సులు రెన్యువల్ పొందడానికి ఆన్ లైన్ లో రాగా ఇప్పటికీ పెండింగ్ లో ఉండడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ పొందడానికి వచ్చిన అభ్యర్థులతోనూ ఆయన మాట్లాడారు. కామన్ సర్వీస్ సెంటర్ లో కట్టిన చలానా పత్రాలను పరిశీలించారు. మధ్యవర్తులు, ఏజెంట్ల వద్దకు ప్రజలు వెళ్లరాదని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్ లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు నేరుగా తమ మొబైల్ ఫోన్ల నుంచి ఆన్ లైన్ సేవలు పొందవచ్చని అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు తెలుసుకోవడానికే ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. వాహన, సారధి పోర్టల్ ను పరిశీలించామన్నారు. డ్రైవింగ్ పరీక్షల కొరకు ట్రాక్ ఏర్పాటు చేయాలని, కార్యాలయం సొంత భవనంను కేటాయించాలని ఎంవిఐ కె రవికుమార్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. చీరాల తనిఖీలకు కలెక్టర్ వచ్చినట్లు సమాచారం అందుకున్న చీరాల ఆర్డీవో టి చంద్రశేఖర్ హుటాహుటినా అక్కడకు చేరుకున్నారు. ఆయన వెంట చీరాల తహసిల్దార్ గోపాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛ సంక్రాంతి కోసం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు గురువారం ఉదయం నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ కే. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోవు సంక్రాంతి పండుగ దృష్ట్యా నగరంలో స్వచ్ఛ సంక్రాంతి కోసం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఒంగోలు నగరంలో ఎక్కడ కూడా రోడ్ల పక్కన చెత్తకుప్పలు ఉండటం మరియు నగరంలో గల ప్రధాన రహదారులతో పాటు అన్ని రహదారులు కూడా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి అని కమీషనర్ ఆదేశాలు ఇచ్చారు. ప్రతిరోజూ కూడా ఉదయంనే ప్రధాన రహదారులు శుభ్రపరచాలి అని ఆ తరువాత డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ సేకరణ చెప్పట్టాలి అని సానిటరీ ఇన్స్పెక్టర్లకు మరియు సానిటరీ సెక్రటరీలు ఆదేశాలు ఇచ్చారు. అలానే ఈ స్వచ్ఛ సంక్రాంతి స్పెషల్ డ్రైవ్ కోసం సానిటరీ ఇన్స్పెక్టర్లకు అవసరమైన ట్రాక్టర్లు, జేసీబీ లను సమకూర్చవలసినిదిగా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఉన్నంతవరకు ఎవరు కూడా ముందస్తు అనుమతి లేకుండా సెలవులు తీసుకొంటే వారిపై శాఖాపరమైన చర్యలు కూడా తీసుకొంటాము అని హెచ్చరించారు. దీనికోసం అందరం కలిసి మన ఒంగోలు నగర ప్రజలు ఈ సంవత్సరము స్వచ్ఛ సంక్రాంతి జరుపుకొనేలా చేద్దాము అని కమీషనర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ రామ్‌భూపాల్‌రెడ్డి, ఐసయ్య, వైష్ణవి, అసిస్టెంట్ ఇంజనీర్లు, సానిటరీ ఇన్స్‌పెక్టర్లు, అన్ని సచివాలయాల శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు 2026

## శిక్షణతో భద్రత సాంకేతికత ద్వారా పరివర్తన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు 2026లో భాగంగా గురువారం హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడుపుటపై హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ జరిగింది. ఈ ఈ బైక్ ర్యాలీని ఆర్ సుశీల ఉప రవాణా కమీషనర్, ప్రకాశం జిల్లా ఒంగోలు వారు జండా ఊపి ద్విచక్ర వాహన ర్యాలీని ప్రారంభించినారు. ఈ హెల్మెట్ అవగాహన ద్విచక్ర వాహన ర్యాలీ చర్చి సెంటర్ కలెక్టర్ ఆఫీస్ సర్కిల్ నుండి 100 ద్విచక్ర వాహనంలతో అద్దంకి బస్టాండ్ వరకు మరియు అద్దంకి బస్టాండ్ నుండి కొత్తపట్నం బస్టాండ్ మీదుగా తిరిగి మరల కలెక్టర్ ఆఫీస్ సర్కిల్ వద్దకు వచ్చి మానవహారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ వారు ద్విచక్ర వాహన డీలర్ వారు మోటార్ వాహన తనిఖీ అధికారులు కే రామచంద్రరావు ఎల్ సురేంద్ర ప్రసాద్, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు ధర్మేంద్ర, కే జయప్రకాష్, బి భాను ప్రకాష్, డి జస్వంత్, హోంగార్డులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# లేని గాయాలను సృష్టించి జనసేన పార్టీ పై బురద జల్లుతున్నారు

### ప్రతి చిన్న గొడవకు పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తున్నారు

### ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లకు పరిమితం చేసిన వైసీపీకి బుద్ధి రాలేదు

### వైసీపీకి స్వప్రయోజనాలు ముఖ్యం

### మాచవరం ఘటన పై జనసేన పార్టీ నేతల ధ్వజం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

వైసిపి కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఎటువంటి గాయాలు లేని నాగులుప్పలపాడు మండలం మాచవరం ఉపసర్పంచ్ నాగేశ్వరరావుకు పెద్ద గాయాలు అయినట్లు, చికిత్స పొందుతున్నట్లు డ్రామాలాడుతూ జనసేన పై, పవన్ కళ్యాణ్ పై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారని జనసేన పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలు నగర పరిధిలోని పేర్నమిట్టలో పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాగులుప్పలపాడు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత ఆర్థిక గొడవలను పార్టీలకు ఆపాదించడం సిగ్గుచేటు అన్నారు. కోపంతో వస్తున్న వైసిపి ఉప సర్పంచ్ వైసిపి ఉప సర్పంచ్ ఉలిచి నాగేశ్వరరావు మెట్లను గుద్దుకొని స్వల్ప గీచుకుపోయిన గాయాలయ్యాయి అన్నారు. నాగేశ్వరావును ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా, ప్రథమ చికిత్స చేసి డిశ్చార్జ్ చేస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. అయితే నాగేశ్వరరావు డిశ్చార్జ్ కాకుండా తమ జిల్లా నాయకులు వచ్చి పరామర్శించేంతవరకు హాస్పిటల్లోనే ఉన్నారన్నారు. చిన్నపాటి గీసుకుపోయిన గాయాలకు పెద్ద పెద్ద బ్యాండేజ్ లు వేసి కాలు విరిగిపోయినట్లు, చితికిపోయినట్లు నటిస్తున్నారన్నారు. కనీసం స్థానిక నాయకులను అడిగి జరిగిందేమిటో తెలుసుకొని జిల్లా నాయకులు మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఏపీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి పార్టీని ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లకు పరిమితం చేసిన ఇంకా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. జరిగిందేమిటో తెలుసుకోకుండా ప్రతి దానికి పవన్ కళ్యాణ్ పై, జనసేన పార్టీ పై బురద చల్లడం వైసీపీ నేతలకు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తలుగా, పవన్ కళ్యాణ్ ఆదేశాలకు లోబడి జనసేన పార్టీ కార్యకర్తలు మౌనంగా ఉన్నారని, దీనిని అలుసుగా తీసుకోవద్దని హెచ్చరించారు. బజారు స్థాయి నాయకులు కూడా ఫేస్బుక్లలో, ట్విట్టర్లలో నోటికి వచ్చినట్లు విమర్శించడం తగదని హితవు పలికారు. ఇప్పటికే విమర్శలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. సమావేశంలో జనసేన పార్టీ నాయకులు నున్న బాలసుబ్రమణ్యం, యాసీన్ షరీఫ్, కొణిజేటి ధనుష్, కామేపల్లి శ్రీనివాసరావు, పోతినేని శ్రీరామ్, నూక తోటి ఇమ్మానియేల్, భూపతి వెంకటేష్, పల్లపు సాయి, కొండపి బ్రహ్మం, ఆరం వెంకటేశ్వర్లు, నూకతోటి ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 8)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో గురువారం రోజున గ్రామ సర్పంచ్ మందాడి హనుమంతరావు ఆధ్వర్యంలో సర్కారు రాజముద్రతో ముద్రించబడిన పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ ఎం. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మరియు సర్పంచ్ చేతుల రైతులకు రాజముద్రతో ముద్రించబడిన పట్టాదారు పాసుపుస్తకాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ తో రాజముద్ర గలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని, భూ సమస్యలు ఏమైనా ఉంటే రీ సర్వే ద్వారా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ టి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ మందాడి హనుమంతరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, నక్క మస్తాన్, కొల్లి శేషయ్య, మండల సర్వేయర్, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎస్ఎస్ఎన్‌లో సంక్రాంతి సంబరాలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

స్థానిక ముంగమూరు రోడ్లోని ఎస్ఎస్ఎన్‌లో డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా గురువారం జరిగినవి కార్యక్రమనకు ముఖ్య అతిథిగా ఎస్ఎస్ఎన్ డి3నగ్రీ కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు ఆయన మాట్లాడుతూ పుడమి తల్లి ముగ్గుల చీర కట్టి మురిసిపోయిందని, ఇల పైకి ఇంద్రధనస్సు వచ్చిందని, తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా నారిమణులు చేసిన రంగవల్లులు మంత్రముగ్ధుల్ని చేశాయని తెలియచేశారు. ఈ ముత్యాల ముగ్గుల పోటీ విశేష స్పందన లభించింది బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ సంస్కృతి సంప్రదాయాలతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వరకు అనేక విషయాలను తెలియచేస్తూ సందేశాత్మకంగా చిత్రీకరించారు అనంతరం డైరెక్టర్ చేతుల మీదుగా మొదటి, రెండవ బహుమతులు పోటీలో పాల్గొన్న విజేతలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో చీూా ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్ర బాబు, పీ నీలిమ, బి శ్యామల, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖరరెడ్డి, ఏఓ శ్రీకాంత్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సూచిక బోర్డు ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 8)

మండలంలోని జాతీయ రహదారి-216కి తూర్పు తీర ప్రాంతం, ప్రసిద్ధి ఓడరేవు అయిన మోటుపల్లి, 10 గ్రామలకు వేళ్ళే రహదారికి సూచక బోర్డ్ లేకపోవడం వాహనదారులు పడుతున్న ఇబ్బందులు గమనించిన మోటుపల్లి పంచాయతీ చెందిన తెదేపా యవనాయకులు కోక్కిలిగడ్డ రామాంజనేయులు సమస్యను జాతీయ రహదారి-216 కార్యాలయల అధికారులకు తెలియజేయటంతో బుధవారం ఊరి పేరు తెలిపేలా బోర్డు ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. సమస్యను అదికారులకు తెలియజేసి బోర్డు పేట్టేలా కృషి చేసిన కోక్కిలిగడ్డ రామంజనేయులను వారు అభినందించారు.

# జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 8)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి అధ్యక్షతన ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. భారతీయ సంస్కృతి సాంప్రదాయంలో సంక్రాంతి పండుగ చాలా ముఖ్యమైనదిగా భావిస్తారు. సంక్రాంతి ముగ్గుల పోటీలు తెలుగు సాంప్రదాయంలో భాగంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముగ్గులు వేయడం అనేది సాంప్రదాయంలో భాగంగా ఉన్నప్పటికీ ఇందులో శాస్త్రీయ దృక్కోణం కూడా ఉందని విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా రంగవల్లులు తీర్చేదిద్దారు. తర్వాత గొబ్బి పాటలతో ఆటపాటలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 16వ విడత సామాజిక తనిఖీ పై పుల్లలచెరువులో గ్రామసభ



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జనవరి 8)

మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మండలం పుల్లలచెరువు గ్రామ సచివాలయం నందు ఉపాధి హామీ పథకం పై 16వ విడత సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించడం జరిగిందని మొత్తం 2647 జాబ్ కార్డు లు ఉండగా అందులో 1734 మంది జాబ్ కార్డు దారులకు పని కల్పించారని ఇందులో 19 జాబ్ కార్డులు 100 రోజులు పని పూర్తి అయినవని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం పరిశీలించడం జరిగింది. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులను గుర్తించి మొత్తం 107 పనులకు గాను 2 కోట్ల రూపాయలు పైన వేతన దారులకు చెల్లించడం జరిగిందని డిఆర్పి వెంకటేశ్వర్లు నాయక్ తెలియజేశారు. గుర్తించిన అంశాలు డీఆర్పీ డి వెంకటేశ్వర్లు నాయక్ చదివి వినిపించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ బడిపాటి ఓబులేసు, పుల్లలచెరువు-1 ఎంపిటిసి మేడికొండ రాధాక్రిష్ణ, ఏపీవో పి మోషే, ఈసి శివ, టిఎ రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లీకార్జున, గ్రామ పెద్దలు, ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు.

# దర్శి ప్రాంతంలో కార్డన్ సెర్చ్
# సరైన పత్రాలు లేని 67 మోటార్ సైకిళ్లు స్వాధీనం







(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జనవరి 8)

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా మార్కాపురం జిల్లా ఇంచార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు దర్శి డిఎస్పి బి లక్ష్మనారాయణ ఆధ్వర్యంలో దర్శి పట్టణ శివారులోని శివరాజ్ నగర్ ఏరియాలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సెర్చ్‌లో దర్శి సీఐ వై రామారావు సర్కిల్ పరిధిలోని దర్శి, ముండ్లమూరు, కురిచేడు, దొనకొండ ఎస్ఐలు, దర్శి ట్రాఫిక్ ఎస్ఐ ఎం మురళి, కె కమలాకర్, శివ, త్యాగరాజు, భాషాలు అలాగే సుమారు 50 మంది పోలీసు సిబ్బందితో కలిసి శివరాజ్ నగర్‌ను జల్లెడ పట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ముఖ్యంగా గంజాయి గురించి, అలాగే మత్తు పదార్థాల గురించి తనిఖీలు చేయడం జరిగింది. శివరాజ్ నగర్ ప్రాంతానికి సంబంధించిన అన్ని ఇళ్లలో తనిఖీలు చేపట్టి, సరైన డాక్యుమెంట్లు మరియు నంబర్ ప్లేట్లు లేనటువంటి 67 వాహనం గుర్తించి, ఆ వాహన యజమానులకు





కొంతమందికి చలనాలు వేయటం అలాగే రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం కూడా జరిగింది. తదనంతరం దర్శి డిఎస్పి బి లక్ష్మనారాయణ ఆధ్వర్యంలో సిఐ, ఎస్ఐ, పోలీసు సిబ్బంది అందరూ కలిసి డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో స్థానిక శివరాజ్ నగర్ ప్రజలందరినీ మమేకం చేసి శివరాజ్ నగర్ లోని రోడ్ల నందు గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీని కూడా నిర్వహించి, తదుపరి అక్కడి యువత, ఆటో డ్రైవర్లు, వ్యాపారులు, ప్రజల పెద్ద ఎత్తున పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు, గంజాయిని పారదులుదాం"అంటూ ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది. గంజాయి, మాదకద్రవ్యాలు వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం మొత్తం నష్టపోతుందని అధికారులు వివరించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు, క్రీడలు, ఉపాధి వంటి సానుకూల మార్గాల పై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఘనంగా క్విస్ ఫెస్ట్ - 2026 బ్యానర్ లాంచింగ్
# జాతీయస్థాయిలో పాల్గొననున్న విద్యార్థులు

## నాలుగు రోజుల పాటు జగనున్న ఈవెంట్స్

## బ్రోచర్ లాంచింగ్ కార్యమంలో అలరించిన విద్యార్థుల నృత్యాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

ఒంగోలు క్విస్ కళాశాలలో ఏటా ఘనంగా జరిగే క్విస్ ఫెస్ట్ - 2026 బ్యానర్‌ని లాంచ్ చేసినట్లు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్ర వర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. ఈ ఏడాది ఫెస్ట్ నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సైన్స్,టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ ఫార్మసీ థీమ్‌తో ఈ ఏడాది ఫెస్ట్ జరగనుంది. జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న ఫెస్ట్ కావడంతో వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిగా విద్యార్థులు పాల్గొననున్నారు. గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న ఫెస్ట్ కి కూడా స్పందన అద్భుతంగా ఉందని అన్నారు. ఫెస్ట్ లో భాగంగా కల్చరల్స్, టెక్నికల్ ఎక్స్ పో, పేపర్ ప్ర జంటేషన్, స్పోర్ట్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం వెల్లడించింది. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి అందరికీ కలిపి దాదాపు రూ.10లక్షల రూపాయల విలువల బహుమతులు అందజేస్తున్న తెలియజేశారు. బ్రోచర్ లాంచింగ్ సందర్భంగా మాట్లాడిన శ్రీ గాయత్రి దేవి ఏటా క్విస్ ఫెస్ట్ అద్భుతంగా జరుగుతుందని, ఈ ఏడాది మరింత గ్రాండ్ గా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోయిన ఏడాది రివైవ్, రీ యూజ్, రీ సైకిల్ కాన్సెప్ట్ తో పర్యావరణ హితంగా ఫెస్ట్ నిర్వహించామని, ఈ సారి సస్టైనబులిటీ థీమ్ తో సైన్స్,టెక్నాలజీ, ఇంజ నీరింగ్ అండ్ ఫార్మసీ అంశాలను ఎంచుకున్నట్లు చెప్పారు. మ్యూజిక్ కన్సర్ట్, కల్చఅబశ్రీశ్రీరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించామని ఈసారి కూడా సరికొత్త కార్యక్రమాలఅబశ్రీశ్రీను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం విద్యార్థులంతా క్విస్ ఫెస్ట్ - 2026 బ్యానర్ లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాంతో పాటుగా వాళ్లు చేసిన ఫ్లాష్ మాబ్ అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. బ్రోచర్ లాంచింగ్ కార్యక్రఅబశ్రీశ్రీమంలో క్విస్ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, క్విస్ ఫెస్ట్ 2026 క న్వీనర్ డాక్టర్ సమీర్ కుమార్ దేవ శ్రీం కొండ, కో కన్వీనర్లు డాక్టర్ అరుణ్ నంబీ, డాక్టర్‌లక్ష్మవరప్రసాద్, వివిధ విభాగాల హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదిరులు పాల్గొన్నారు.





# పీఎంఈజీపీతో నిరుద్యోగులకు స్వయం ఉపాధి




(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 8)

పీఎంఈజీపీ (ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం)తో కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాటనికి తక్కువ వడ్డీ, సబ్సిడీతో రుణాలను అందించి వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని దిని ద్వారా లబ్ధిదారులు జీవనోపాధి పేంచుకోవాలని యర్లగడ్డ లక్ష్మి కోరారు. గురువారం మండలంలోని సంతరావురు యూనియన్ బ్యాంకు పరిధిలో పీఎంఈజీపీ కింద పదిహేను లక్షల విలువ చేసే టెంట్ హౌస్ ను బ్యాంకు మేనేజర్, మాజీ జెడ్పిటిసి యర్లగడ్డ లక్ష్మి, ఎపిఎం సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం సుబ్బారావు మాట్లాడుతూ యూనిట్ పదిహేను లక్షల్లో 33% సబ్సిడీ మినహాయింపు వుంటుందన్నారు. ఒక కుటుంబంలో ఒక జీవనోపాధి అనేది నినాదంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి మాధవి, వివోఏలు ఝాన్సీ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడి పాలనా దక్షతతో ఏపీకి జాతీయ గుర్తింపు

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 8)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి పాలనలో జరుగుతున్న ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక మార్పులకు భారతదేశ స్థాయి గుర్తింపు రావటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఏపీకి ఆయా రంగాల్లో జాతీయ స్థాయి గుర్తింపు రావటం చంద్రబాబు నాయుడి అనుభవానికి, పాలనా దక్షతకి నిదర్శనమని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన ఒక ప్రముఖ పత్రిక, ఇటీవల ప్రచురించిన కథనంలో ఆంధ్రప్రదేశ్‌లో "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ " వేగంగా మెరుగవుతున్నదని విశ్లేషించటంపట్ల జీవీ గురువారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నూతన విధానాలు, పారదర్శక పాలన, పెట్టుబడుల సేద్యం, డిజిటల్ గవర్నెన్స్ వంటి రంగాలలో జరుగుతున్న వాస్తవ మార్పులను ఆ కథనం ప్రస్తావించిందని ఇది ఏపీ లో కూటమి పాలన ప్రగతికి నిదర్శనం అని పేర్కొన్నారు. గతంలో మాన్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌ను ఐటీ మరియు ప్రపంచస్థాయి పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దిన దృష్టికి, ఇప్పుడు యువనాయకుడు మాన్య ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అదే దిశగా ఆంధ్రప్రదేశ్ తిరిగి దూసుకెళ్తోందని పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌ను ఉద్యోగ సృష్టి, పెట్టుబడులకు అనుకూలమైన, పారదర్శక పాలన కలిగిన రాష్ట్రంగా చూస్తున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ఐటీ ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, పునరుత్పాదక శక్తి వంటి రంగాల్లో పెట్టుబడులు పెరుగుతున్నాయని, ఈ గుర్తింపు రాష్ట్ర యువతలో కొత్త ఆశలు నింపుతోందని, ఆత్మవిశ్వాసం పెంచుతోందని ఆంజనేయులు పేర్కొన్నారు. పాలనా మార్పులు, వేగవంతమైన నిర్ణయాలు, పరిశ్రమలకు అనుకూల వాతావరణం భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను మరింత శక్తివంతమైన ఆర్థిక కేంద్రంగా నిలబెట్టబోతున్నాయని తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో నూతన క్రిమినల్ చట్టాల సమర్థవంతమైన అమలే లక్ష్యం



విలీనమైన పోలీస్ స్టేషన్ల అధికారులతో సమావేశం
కొత్త క్రిమినల్ చట్టాల అమలుకు సంబంధించి రికార్డుల నిర్వహణ పై, స్టేషన్ రైటర్లకు అవగాహన కల్పించారు
జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 8)**

ప్రకాశం జిల్లాలో ఇటీవల విలీనమైన పలు పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో కొత్తగా అమలులోకి వచ్చిన క్రిమినల్ చట్టాల ప్రకారం, ప్రతి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించవలసిన రికార్డుల నిర్వహణ, రిజిస్టర్లు, ఫైలింగ్ విధానాలు, నూతన ప్రొఫార్మాలు, పలు అంశాలపై అవగాహన కల్పించేందుకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని గాలక్సీ కాంప్లెక్స్‌లో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించాలనే లక్ష్యంతో రూపొందించిన నూతన క్రిమినల్ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే, కొత్త చట్టాలకు అనుగుణంగా రూపొందించిన అన్ని రిజిస్టర్లు తప్పనిసరిగా, సక్రమంగా మరియు సమయానుకూలంగా నిర్వహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నూతన చట్టాల ప్రధాన లక్ష్యం డిజిటలైజేషన్, వేగవంతమైన న్యాయం సాధన అని ఎస్పీ తెలిపారు. దీనిలో భాగంగా జీరో ఎఫ్ఐఆర్, ఇన్వెస్టిగేషన్ రిజిస్టర్, ఈ కంప్లైనెంట్స్ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో పలు రికార్డుల నిర్వహణ కీలకమని పేర్కొన్నారు. అధికార పరిధితో సంబంధం లేకుండా నమోదు చేసే జీరో ఎఫ్ఐఆర్ కాపీతో పాటు, దర్యాప్తు పురోగతి వివరాలు, ఈ-సమన్స్ పంపే ప్రక్రియ, నేర దృశ్యాల వీడియో రికార్డింగ్, ఈ-సాక్ష్యం వంటి డిజిటల్ విధానాలకు సంబంధించిన రిజిస్టర్లు కూడా కొత్త ప్రొఫార్మా ప్రకారం జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. నేరాల దర్యాప్తు వేగవంతం చేయడంలో భాగంగా, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలపై జరిగే నేరాల దర్యాప్తును నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలని సూచించారు. ప్రధానంగా పోలీస్ స్టేషన్లలో వలస కార్మికుల సమాచారమును ఎప్పటికప్పుడు సేకరించాలని, గ్రామ, వార్డు ప్రొఫైల్ మ్యాపింగ్ ను పూర్తి సమాచారంతో సిద్ధం చేసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని, సీసీటీవీ కెమెరాల స్థానాలు, దిశలు, కవరేజ్‌ను మళ్లీ సరిచేసి కీలక ప్రాంతాలు స్పష్టంగా కనిపించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. డీజీపీ ఆఫీస్ నుండి వచ్చే ఫైల్స్‌కు రెప్లయ్స్, గ్రేవ్ కేసులకు సంబంధించిన సీడీ ఫైల్స్‌కు సంబంధించి ఇండెక్స్, అలాగే వివిధ చెక్ లిస్టల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. కొత్త చట్టాల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదని, అన్ని రికార్డులు సమయానుకూలంగా, ఖచ్చితంగా నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రాపర్టీ, గవర్నమెంట్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు.

కొత్త మార్పుల ప్రకారం, ఛార్జ్‌షీట్ దాఖలు, ఎఫ్ఎస్ఎల్ నివేదికల నమోదు, అలాగే ప్రిలిమినరీ ఎంక్వైరీ రికార్డుల విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. రికార్డులన్నింటినీ క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (జజుచీూ) పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డిఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, కందుకూరు సిఐ షేక్ అన్వర్ బాషా, గుడ్లూరు సీఐ జి మంగారావు, అద్దంకి సీఐలు డి మల్లికార్జునరావు, సుబ్బరాజు, సంతమాగులూరు ఇన్స్పెక్టర్ కె వెంకట్రావు, అన్ని స్టేషన్ల రైటర్లు, అసిస్టెంట్ రైటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్








**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 8)**

వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వైయస్ఆర్‌టీఏ రాష్ట్ర అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జంషీద్, ట్రెజరర్ ఎస్ ప్రేమ్‌సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సికె వెంకట్‌నాథ్‌రెడ్డి, బాపట్ల, కృష్ణా జిల్లాల అధ్యక్షులు బి సురేష్, ఎంవి మహంకాళీరావు, జి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దేవరాజు గట్టులో శ్రీ గంగా భోజన హోటల్ ప్రారంభం



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 8)**

మండలంలోని దేవరాజు గట్టు గ్రామంలో ప్రొప్రైటర్ పాముల పోలురాజు శ్రీ గంగా భోజన హోటల్‌ను యర్రగొండపాలెం నియోజకవర్గం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు లక్ష్మ దేవి, మాజీ మండల అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీను, మాజీ మండల అధ్యక్షులు చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జిల్లా కమిటీ సభ్యులు జెడ్డా రవి, ఆకుమల్ల శ్రీనివాస్ రెడ్డి, దండా వెంకటేశ్వర రెడ్డి, చింతగుట్ల సుబ్బరామిరెడ్డి, తోకల ఎల్లయ్య, నరాల వెంకటనారాయణ, వెంగల్‌రెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, రాగాల ఈశ్వర్ కుమార్, వెన్నా సుబ్బారెడ్డి, సత్యంరెడ్డి, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రం అందుకున్న పాలపర్తి లక్ష్మీనారాయణ






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)**

ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు చేతుల మీదుగా 48వ డివిజన్ నాయకులు ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రం అందుకున్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో బాగా పనిచేసిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు ఇవ్వాలని టిడిపి అధిష్టానం నిర్ణయించడంతో గురువారం ఒంగోలులోని జిల్లా టిడిపి కార్యాలయంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గంలో పనిచేసిన కార్యకర్తలకు అందజేశారు. అందులో భాగంగా టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి లక్ష్మీనారాయణ ఆ ప్రసంశా పత్రాన్ని అందుకున్నారు. రాబోయే రోజుల్లో కూడా పార్టీ కోసం కష్టపడాలని ఆయన తెలిపారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఎస్సీ రైతులకు డ్రిప్పు సేద్యం పరికరాలు ఉచితం
ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 8)**

రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తుందని, రైతుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ ఆధ్వర్యంలో గురువారం వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డు నందు షెడ్యూల్ కులాలకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా చీఫ్ విప్ జీవీ ముఖ్య అతిథిగా హాజరై ఎస్సీ రైతులకు బ్యాటరీ పవర్ స్ప్రేర్లు, కార్ బాలిన్ పట్టలు, మట్టి పరీక్ష కిట్టులు, వరి, మొక్కజొన్న విత్తనాలను అందజేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళి అధ్యక్షతన జరిగిన సదస్సులో చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గం లోని షెడ్యూల్ కులాలకు చెందిన రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేయటం సంతోషకరమన్నారు. సూక్ష్మ సాగునీటి పథకం క్రింద బిందు, తుంపర్ల పరికరాలను ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రైతులకు 100% కల్పించి ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ఐదు ఎకరాల లోపు ఎస్సీ ఎస్టీ సన్న చిన్న కారు రైతులకు ఉచితంగా పరికరాలను సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఐసిఏఆర్ రైస్ రీసెర్చ్ సైంటిస్టులు తీసుకొచ్చిన వరి వంగడం ద్వారానే నేడు ఎకరానికి 40 బస్తాల వరకు దిగుబడి వస్తుందన్నారు. గతంలో ఎకరానికి 10 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చేదని, నేడు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ సైంటిస్టులు తీసుకొచ్చిన వరి వంగడాల ద్వారా దిగుబడి పెరిగి 40 బస్తాలు వస్తుందన్నారు. రీసెర్చ్ సమస్త వారు దేశంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ ఆహార భద్రతకు రైతు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సైంటిస్టుల సలహాలు సూచనలు రైతులు విధిగా పాటించి మంచి దిగుబడును సాధిస్తూ, ఆర్థిక ప్రగతి సాధించాలని ఆయన కోరారు. తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు వచ్చే పంట సాగు వైపు రైతులు ముగ్గు చూపాలని సూచించారు. ఉద్యానవన పంటలు మంచి లాభాలు ఉన్నాయి సమకూరుస్తుందని, పండ్లు, కూరగాయలు తదితర హార్టికల్చర్ పంటల సాగువలన రైతు ఆర్థిక ప్రగతి సాధించవచని తెలిపారు. ఇవ్వచ్చుగా వర్గంలో ఎస్సీ, ఎస్టీ రైతులు కూటమి ప్రభుత్వం అందిస్తున్న నూరు శాతం రాయితీ బిందు సేద్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని పండ్ల తోటల సాగు చేసి అధిక దిగుబడితో మంచి లాభాలు పొంది ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పరికరాలకు రాయితీలు పథకాలు ప్రవేశపెట్టిందని రైతులందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి హాజరైన సైంటిస్టులను ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి రవికుమార్, ఐదు మండలాల ఏవోలు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ తనిఖీ

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 8)**



అద్దంకిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ 2ను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్ లక్ష్మానాయక్ గురువారం రాత్రి సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హాస్టల్‌లోని







సదుపాయాలను ఆయన పరిశీలించారు. పూర్తిస్థాయిలో 62 మంది విద్యార్థులు హాస్టల్లో ఉన్నట్లు ఆయన గుర్తించారు. పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న తీరు పై ఆరా తీసి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ హాస్టల్ లో విద్యార్థుల కోసం కూల్, హాట్ డ్రింకింగ్ వాటర్ సదుపాయం ఉన్నది. స్నానానికి వేడి నీళ్ల కోసం గీజర్లు, చదువుకోవడానికి స్టడీ చైర్స్ ఉన్నాయి. డిఎంఎఫ్ నిధులతో ఈ సదుపాయాలను హాస్టల్లో ఏర్పాటు చేశారు. వాటి స్థితిగతులను లక్ష్మా నాయక్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఏఎస్‌డబ్ల్యూఓ యువ స్వరూప, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వీరాస్వామి, ఇతర అధికారులు ఉన్నారు.

## బాధితుడికి అండగా ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 8)**

బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలంలోని మున్నంవారిపాలెం గ్రామానికి చెందిన భోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి గత వారం క్రితం ప్రమాదంలో గాయపడి ఒంగోలు సంఘమిత్ర హాస్పటల్‌లో చేరాడు. వైద్య ఖర్చుల, మెరుగైన వైద్యం కోసం పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎల్‌ఓసీ ద్వారా రూ.1.96 లక్షలను గురువారం క్యాంపు కార్యాలయ ప్రతినిధులు స్థానిక నాయకుల సమక్షంలో బాధిత కుటుంబానికి అందచేశారు. ఆపదలో వారి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ సిబ్బంది, అఖిల్, మున్నంవారిపాలెం గ్రామ అధ్యక్షుడు పలపట్లు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్ సెర్చ్





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 8)

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు ఆధ్వర్యంలో మార్కాపురం సీఐ సుబ్బారావు, సబ్ డివిజన్‌ల పరిధిలో ఎస్ఐలు, సిబ్బంది కలిసి గురువారం మార్కాపురం పట్టణంలోని ఎస్టేట్ కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి, సరైన పత్రాలు లేని 24 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. గంజాయి,

## సరైన పత్రాలు లేని 74 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు





మాదకద్రవ్యాలు సేవించవద్దని, తద్వారా వాటి వల్ల కలిగే అనర్ధాలను, చట్టాల గురించి ప్రజలకు తెలియజేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా కనిగిరి డిఎస్పి పి.సాయి ఈశ్వర యశ్వంత్ ఆధ్వర్యంలో కనిగిరి సీఐ యు శ్రీనివాసులు, పామూరు సిఐ ఎం శ్రీనివాసరావు కనిగిరి సబ్ డివిజన్ ల పరిధిలో ఎస్ఐలు, సిబ్బంది కలిసి కనిగిరి టౌన్‌లో తెల్లవారుజామున మంగళిమాన్యం కాశిరెడ్డి కాలనీ, బృందావన్ కాలనీ రాజీవ్ కాలనీ, బీసీ కాలనీ ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి సరైన పత్రాలు లేని 50 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చెక్‌పోస్ట్ నుంచి పామూరు బస్టాండ్ వరకు "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో అధికారులు, ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించి, పామూరు బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించవద్దని, వాటి వల్ల కలిగే అనర్థాలు మరియు వర్తించే చట్టాల గురించి యువత, ఆటో డ్రైవర్లు, వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించి, వారితో ప్రతిజ్ఞ చేయించడమైనది. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్



కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. వారి ప్రాంతంలో చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్‌ల ఎస్ఐలు మాధవరావు, సైదు బాబు, అంకమ్మరావు, సాంబశివరావు, స్పెషల్ పార్టీ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

# వన్ ఆఫీసర్ వన్ ఇన్స్టిట్యూషన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల సందర్శించిన ఎంపీడీవో

### పుల్లలచెరువులో విద్య పై అవగాహన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జనవరి 8)

జిల్లా కలెక్టర్ రాజబాబు దిశానిర్దేశాల మేరకు అమలవుతున్న వన్ ఆఫీసర్ వన్ ఇన్స్టిట్యూషన్ కార్యక్రమంలో భాగంగా పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు పర్యవేక్షణ గురువారం నిర్వహించారు. ఎంపీడీవో మరియదాసు పాఠశాలను సందర్శించి, స్టడి వేళలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన విద్యే భవిష్యత్తును నిర్మించే ప్రధాన బలం అని పేర్కొన్నారు. పరీక్షలకు సిద్ధం కావడంలో క్రమశిక్షణ,సమయపాలన, ప్రణాళికాబద్ధమైన చదువు పద్ధతి ఎంత ముఖ్యమో అర్థమయ్యేలా వివరించారు. చదువులో ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలి,లక్ష్యాలను ఎలా నిర్ణయించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంపీడీవో సందర్శనపై ఆనందం వ్యక్తం చేశారు. మండలంలో విద్యా ప్రమాణాల పెంపుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

# మత్తు పదార్థాల వినియోగాన్ని ఆదిలోనే అరికట్టాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

మత్తు పదార్థాల వినియోగాన్ని ఆదిలోనే అరికట్టడం ద్వారా భవిష్యత్తులో రాబోయే ఆరికపరమైన సమస్యలను ఆర్థిక పరమైన ఇబ్బందులకు దూరంగా ఉండొచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. గురువారం పట్టణంలోని సంతపేటలో గల సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించిన న్యాయమూర్తి అక్కడ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగే చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన పథకాలలో ముఖ్యమైన డ్రగ్స్ కు వ్యతిరేకంగా రూపొందించిన కార్యక్రమంలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలలోని పాఠశాలల్లోని వసతి గృహాల్లో అవగాహన కలిగే చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా న్యాయమూర్తి బాల్య వివాహాల వల్ల జరిగే ప్రతికూల ఫలితాలను వివరిస్తూ వివేకానందుడు యొక్క జయంతి వారోత్సవాల్లో భాగంగా ఆ మహానుభావుడు సూచించిన మంచి మాటలను ఆచరణలో పెట్టాలని తద్వారా బలమైన దేశాన్ని రూపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహకులు అంకబాబు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి అందజేత



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జనవరి 8)

పేదలకు సిఎం సహాయనిధి ఓ వరమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి, యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డిలు అన్నారు. మండంలోని వివిధ గ్రామాల్లో గురువారం పర్యటించి బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. మేకల శామ్యూల్ (గార్లదిన్నె) రూ.50వేలు, కోలా మార్తమ్మ (గార్లదిన్నె) రూ.26,960, కొర్రపాటి పెద్ద మాల కొండయ్య (మునగపాడు) రూ.68,705, మిడతల గురవమ్మ (మునగపాడు) రూ.20వేలు, నాగిరెడ్డి అనంతరెడ్డి (నాగిరెడ్డిపల్లి) రూ.67,669, పల్నాటి వెంకట అఖిలేశ్వరి (పెదారికట్ల) రూ.25 వేలు, గంజికుంట రవణయ్య (పెదారికట్ల) రూ.30వేలు, జిల్లెల్ల అనసూయమ్మ (వాగేమడుగు) రూ.37,142లు వెరసి రూ.3,25,476ల చెక్కులను వారికి అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా పలుకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందన్నారు. ఏ సమస్య వచ్చినా మీకు అండగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, మాజీ మండల కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,









# పిల్లల తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా డ్రైవింగ్ చేయాలి

### బాపట్ల డీఎస్పీ జి రామాంజనేయులు







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 8)

పిల్లల తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా డ్రైవింగ్ చెయ్యాల్సిన బాధ్యత స్కూల్ బస్ డ్రైవర్లపై ఉందని బాపట్ల డిఎస్పీ జి రామాంజనేయులు అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నందు స్కూల్ బస్ డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ డ్రైవర్ వృత్తి ఎంతో బాధ్యతా యుతమైనదని నిర్లక్ష్యంతో వాహనాలను నడపడం తగదని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని కోరారు. అన్ని జంక్షన్‌లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందని డ్రైవర్లు రూల్స్ అతిక్రమిస్తే సీసీ ఫుటేజ్ ఆధారంగా వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాపట్ల జిల్లాలో ప్రమాదాల సంఖ్యను జీరో తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. మరొక అతిధిగా పాల్గొన్న జిల్లా రవాణా శాఖ అధికారి టి కె పరంధామరెడ్డి మాట్లాడుతూ ఓవర్ స్పీడ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రైవర్లందరూ పరిమిత వేగంతో వాహనాలను నడపాలని కోరారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డి విజయమ్మ మాట్లుడుతూ డ్రైవర్లందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత వహించాలని, కంటి చూపు కాపాడుకోవాలని డ్రైవర్లను కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఎన్‌జిఓ రాజా సల్మాన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డిబివి రంగారావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, మెడికల్ ఆఫీసర్ ఎ నరేంద్రకుమార్, అధిక సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.



# జిల్లా ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా యారవ సురేష్ ఎన్నిక

(షణ్ముఖ వెలుగు, బద్వేలు, జనవరి 8)

కడప జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా యారవ సురేష్ ఎన్నికైనట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు, తన పదవికి న్యాయం చేస్తూ ఓబిసి సంఘం అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని తెలియజేశారు. రాబోయే రోజుల్లోనూ ఓబిసి పటిష్టతకు మరింత కృషి చేసి తన పదవికి న్యాయం చేస్తారని తెలియజేశారు. ఈ మేరకు తన ఎన్నికకు సహకరించిన బిజెపి జిల్లా ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రెసిడెంట్ వెంకటరాముడు, బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొలిశెట్టి పవన్ కుమార్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రెసిడెంట్ అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రమణయ్య, వెంకటసుబ్బయ్య తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com